రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

■ వైద్యులు సమయపాలన పాటించాలి ■ కలెక్టర్ సత్య శారద

నర్సంపేటరూరల్: ప్రభుత్వ దవాఖాన, మెడికల్ కళాశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సత్యశారద

నర్సంపేటరూరల్, నవంబర్ 14: ఆస్పత్రికి వచ్చే రోగులకు డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. నర్సంపేటలోని జిల్లా వైద్య కళాశాల, ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఆస్పత్రి, వైద్య కళాశాలలోని అన్ని విభాగాలు, బ్లాక్‌లను పరిశీలించారు. ఆస్పత్రి ఫార్మసీలోని మందులు, రికార్డులను తనిఖీ చేశారు. ఏమైనా మందుల కొరత ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. అలాగే, వైద్య కళాశాల, వైద్య విద్యార్థుల హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించి బోధనా తీరుపై ఆరా తీశారు. ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆఫ్‌లైన్ తరగతులకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, సీపీవో గోవిందరాజన్, డీఆర్డీవో కౌసల్యాదేవి, ఆర్డీవో ఉమారాణి, మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జోనా, తహసీల్దార్ రాజేశ్, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ నర్సంపేటలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. వివిధ ప్రశ్నలు సందిస్తూ విద్యార్థుల నుంచి సమాధానాలు రాబడుతూ కలెక్టర్ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. అదేవిధంగా జిల్లా స్థాయి షార్ట్‌పుట్‌లో సిల్వర్ మెడల్ సాధించిన రక్షితను అభినందించారు.

సర్వేను వేగవంతం చేయాలి

ఖానాపురం/నర్సంపేట: సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. ఖానాపురం మండలకేంద్రంలో సర్వేను ఆమె నర్సంపేట ఆర్డీవో ఉమారాణితో కలిసి పరిశీలించారు. సర్వేలో ఎన్యూమరేటర్లు ఇంటి యజమానులు ఇచ్చిన వివరాలను మాత్రమే నమోదు చేసుకోవాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో భారతి, ఎంపీవో సునీల్, ఏఎస్‌వో ఉన్నారు. అంతేకాకుండా నర్సంపేట పట్టణంలో సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిల్ కమిషనర్, అధికారులు ఉన్నారు.

గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న ఎంఈవో అశోక్‌కుమార్

పోచమ్మమైదాన్, నవంబర్ 14: విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరూ వియోగించుకోవాలని వరంగల్ ఎంఈవో గంప అశోక్‌కుమార్ కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఎల్లంబజార్‌లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం సరస్వతీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వయస్సుతో సంబంధం లేకుండా గ్రంథాలయాల వల్ల అపార జ్ఞానాన్ని పొందొచ్చని ఎంఈవో సూచించారు. తద్వారా భవిష్యత్‌లో ఉన్నత స్థానాన్ని అధిరోహించొచ్చన్నారు. ముందుగా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి కె.శశిజాదేవి, గ్రంథ పాలకులు డీ అమీనా, బీ పద్మారావు, ఐ రాంచందర్, రాజమౌళి, లక్ష్మీనారాయణ, సిబ్బంది ఎం చిన్నబాబు, లలిత, రజిత, లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రోజు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల ధర్నా

ఖిలావరంగల్/సంగెం, నవంబర్ 14: లగచర్ల ఘటనను నిరసిస్తూ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్జెల రాంకిషన్, ట్రెసా జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, టీవీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ పాల్గొన్నారు. అలాగే, లగచర్ల ఘటనను ఖండిస్తూ సంగెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ రాజ్‌కుమార్‌తోపాటు ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు శారద, బాలాజీ, జూనియర్ అసిస్టెంట్లు జి.నరేందర్, రాజేశ్వరి, రికార్డు అసిస్టెంట్లు లక్క సుధాకర్, యాకయ్య, కార్యాలయ సిబ్బంది నిర్మల, రాణి, శాంత, సుధీర్, నవీన్, నర్సయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★Operation Theater Boys, Medical Shop Assts. & Computer Operators/Administrators /Supervisors Required Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm
NTW-450

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKER BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రాష్ట్రస్థాయి వచన పోటీల్లో ఉప్పరపల్లి విద్యార్థి ప్రతిభ

చెన్నారావుపేట, నవంబర్ 14: రాష్ట్రస్థాయి వచన పోటీల్లో ఉప్పరపల్లి జడ్పీహెచ్ ఎస్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని కళ్లపు హరిప్రియ ద్వితీయ స్థానం పొందినట్లు హెచ్ఎం జయ గురువారం తెలిపారు. హరిప్రియతోపాటు గైడ్ టీచర్ మాధవికి హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ప్రముఖ కవి అందెశ్రీ, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ డాక్టర్ అలేక్య పుంజాల చేతులమీదుగా బహుమతి, సర్టిఫికెట్ అందించి సత్కరించినట్లు చెప్పారు.

వాలీబాల్ పోటీలకు గొర్రెకుంట విద్యార్థులు

గీసుగొండ: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదవుతున్న కామాటికారు సౌమ్య వరంగల్‌లో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ హేమలత తెలిపారు. అలాగే, 10వ తరగతికి చెందిన అక్షయ్, స్వాదీప్, అనుష్ బేస్‌బాల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థులను హెచ్ఎం కిరణ్మయి, ఉపాధ్యాయులు అభినందించారు.

అనారోగ్యంతో మాజీ ఉప సర్పంచ్ మృతి

లక్ష్మీనర్సయ్య (ఫైల్)

నర్సంపేటరూరల్, నవంబర్ 14: అనారోగ్యంతో గురిజాలకు చెందిన మాజీ ఉప సర్పంచ్ ముచ్చింపుల లక్ష్మీనర్సయ్య(75) గురువారం మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మంచిక హరీశ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, కార్యకర్తలు పరామర్శించారు.

పోచమ్మమైదాన్: ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాలలో స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

ఖానాపురం: బుధరావుపేట జడ్పీహెచ్ఎస్‌లో మాక్ పోలింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రఘుపతి

చెన్నారావుపేట: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీవాణి

ఘనంగా బాలల దినోత్సవం

- ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో వేడుకలు
- చాచా నెహ్రూకు ఘన నివాళి
- విదార్థుల స్వయంపాలన దినోత్సవం
- జాతీయ నేతల వేషధారణలో పిల్లలు

గిర్మాజీపేట: స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో వేడుకలు నిర్వహించారు. పలు స్కూల్‌లో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. నర్సంపేట మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురిజాల జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహేశ్వరంలోని పట్టణ బాలుర గురుకులంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గురుకుల ప్రత్యేక అధికారి ఇషాక్‌అలీ బహుమతులు అందజేశారు. లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్‌లో వేడుకలు జరిపారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతం, వరంగల్ 27వ డివిజన్ వెంకట్రామ జంక్షన్‌లో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కరీమాబాద్‌లోని న్యూ కౌటిల్యాస్ ఎస్ఏ పాఠశాలలో ప్రిన్సిపాల్ కోడం శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి పిల్లలకు పాఠాలు బోధించారు. నెక్కొండలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్, నల్లబెల్లిలోని గ్రంథాలయం, రుద్రగూడెంలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్ టెక్నో పాఠశాల, కారుణ్యజ్యోతి, శ్రీవిద్యానికేతన్ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఖానాపురం మండలం అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌లో స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు. బుధరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎస్సై రఘుపతి, ఎంఈవో శ్రీదేవి, హెచ్ఎం ఆరిఫ్ ఓటుహక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఖానాపురం జడ్పీహెచ్ఎస్‌లో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలలకు పండ్లు పంపిణీ చేశారు. చెన్నారావుపేటలోని కేజీబీవీ, సిద్ధార్థ పాఠశాల జరిగిన వేడుకల్లో ఎంపీడీవో శ్రీవాణి పాల్గొని మాట్లాడారు. వర్ధన్నపేట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా వేడుకలు జరిగాయి. వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని కృష్ణాకాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. అనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎస్ఆర్ రంగనాథన్‌కు నివాళులర్పించారు. గీసుగొండ మండలం కొమ్మాల, గంగదేవిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్సంపేటలోని అక్షర టెక్నో స్కూల్‌లో చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దుగ్గొండి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో లెక్కల అరుంధతి పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లంపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు పాటల పోటీలు, రోల్ ప్లే, మాదకద్రవ్యాలపై నాటక ప్రదర్శన ఇచ్చారు. సంగెం మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు క్విజ్, పాటలు, నృత్య పోటీలు నిర్వహించారు. వరంగల్ ఆటోనగర్‌లోని బాలుర పరిశీలక గృహంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాలలో నెహ్రూకు నివాళులర్పించారు. అనంతరం స్వయం పాలన నిర్వహించారు.

కరీమాబాద్: స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

హైటెక్ వ్యభిచార ముఠా గుట్టురట్టు

కాశీబుగ్గ, నవంబర్ 14: వరంగల్ 14వ డివిజన్ బాలాజీనగర్‌లో గురువారం రాత్రి హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టయింది. టాస్క్‌ఫోర్స్ పోలీసుల కథనం ప్రకారం.. లేబర్‌కాలనీకి చెందిన పిట్టల లక్ష్మి బాలాజీనగర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని ఉంటున్నది. ఇతర ప్రాంతాల నుంచి మహిళలను రప్పించి ఏడాది కాలంగా వ్యభిచారం చేయిస్తున్నది. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు సోదాలు చేసి విటుడితోపాటు నిర్వాహకురాలిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం లక్ష్మి, ఇద్దరు మహిళలు, విటుడిని అదుపులోకి తీసుకొని ఎనుమాముల పోలీసులకు అప్పగించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐ సార్ల రాజు, భాను ప్రకాశ్, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

'న్యుమోనియాపై జాగ్రత్తగా ఉండాలి'

చెన్నారావుపేట, నవంబర్ 14: న్యుమోనియాపై పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సరోజ సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య శివిర్, సాన్స్ కార్యక్రమంలో భాగంగా సూరిపెల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం ఆమె పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చంటిపిల్లలకు చల్లని ఆహార పదార్థాలు, చల్లని పానీయాలు ఇవ్వొద్దన్నారు. చలికాలంలో ఉదయం, సాయంత్రం వేళల్లో గాలిలో తేమశాతం ఎక్కువగా ఉంటుందని, పిల్లలను బయట తిప్పొద్దన్నారు. ఒకవేళ బయటకు వెళ్తే మాస్క్ లేదా చేతి రుమాలు ముక్కుకు కట్టాలన్నారు. దగ్గు, ఆయసంతో బాధపడే పిల్లలను వెంటనే వైద్యుల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కీర్య, రెండో ఏఎన్ఎం సుధారాణి, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, నిర్మల, సాంబలక్ష్మి, పూలమ్మ పాల్గొన్నారు.

'108 సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి'

నెక్కొండ, నవంబర్ 14: అత్యవసర సేవలైన 108 అంబులెన్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ రాజ్‌కుమార్ సూచించారు. నెక్కొండలో 108 అంబులెన్స్‌లో పరికరాలు, మందులు, రికార్డులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేశారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సిబ్బంది ఈఎంటీ బెజ్జంకి రమేశ్, పైలెట్ కుమార్ ఉన్నారు.

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

వర్ధన్నపేట, నవంబర్ 14: మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ విజయ్‌కుమార్ హాజరై పిల్లలకు దంత వైద్య పరీక్షలు చేశారు. పిల్లలకు దంత సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు అపర్ణ, భరత్‌రెడ్డి, హెచ్ఎం రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అనుమతి లేకుండా ఆశ్రమాలు నిర్వహిస్తే చర్యలు'

గిర్మాజీపేట, నవంబర్ 14: జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం ఆశ్రమాలు నిర్వహించే వారు విధిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా ఆశ్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆశ్రమాలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే వారు రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 20లోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డీడబ్ల్యూవో సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకోలేని సంస్థలు, ఆశ్రమాలపై ఈ నెల 20 తర్వాత శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సందేహాలు, వివరాలకు దివ్యాంగుల టోల్‌ఫ్రీ నంబర్ 155326, వయోవృద్ధుల టోల్‌ఫ్రీ నంబర్ 14567లో సంప్రదించాలని రాజమణి సూచించారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మట్టెవాడ, నవంబర్ 14: బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మట్టెవాడ సీఐ తుమ్మ గోపి సూచించారు. బట్టలబజార్‌లోని ఆంధ్రా బాలికల ప్రభుత్వ కళాశాలలో బాలల దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాలు, చట్టాలు, ఏటీఎం వినియోగం, డయల్ 100పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సమాజంలో రోజు రోజుకూ నేరాలు పెరిగిపోతున్నాయని, విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రైతు వేదికలోకి ఏవో కార్యాలయం

సంగెం, నవంబర్ 14: మండలకేంద్రంలోని ఏవో కార్యాలయాన్ని సంగెం రైతు వేదికలోకి తరలించినట్లు మండల వ్యవసాయాధికారి చట్ల యాకయ్య తెలిపారు. పాత భవనం పెచ్చులూడుతుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొనారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : సీఐ

కాశీబుగ్గ, నవంబర్ 14: ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అన్నారు. కాశీబుగ్గ చౌరస్తాలో చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో గురువారం 'స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం సేఫ్ ఆన్ రోడ్స్' కార్యక్రమం నిర్వహించారు.

సర్వేను పారదర్శకంగా చేయాలి: కమిషనర్

సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, నవంబర్ 14 : సమగ్ర కుటుంబ, కుల సర్వేను పారదర్శకంగా చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం ఆమె నగరంలోని పలు డివిజన్లలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. సర్వే చేస్తున్న ఎన్యుమనేటర్లను ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ కుటుంబ వివరాలను సేకరించాలన్నారు. కుటుంబ యాజమాని నుంచి సేకరించిన వివరాలను ఎట్టి పరిస్థితుల్లో ఇతరులతో పంచుకోవద్దన్నారు. సర్వేకు వచ్చే ఎన్యుమనేటర్‌కు ప్రజలు సహకరించి సమాచారం అందించాలన్నారు. డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్వో శ్రీనివాస్ ఉన్నారు.

నిబంధనలను విధిగా పాటించాలి: డీఆర్డీవో

రాయపర్తిలో రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తున్న డీఆర్డీవో కౌసల్యాదేవి

రాయపర్తి/దుగ్గొండి, నవంబర్ 14: రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలని డీఆర్‌డీవో కౌసల్యాదేవి సూచించారు. మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, రాగన్నగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆమె సందర్శించారు. ప్రతి రైతు ధాన్యాన్ని ప్యాడీక్లీనర్లను ఉపయోగించి శుద్ధి చేసుకోవాలని సూచించారు. ఆమె వంటె సీసీలు చెవ్వు యాదగిరి, చీపురు దేవేంద్ర, భాగ్యలక్ష్మి, మహ్మద్ హసీనా, సరికొండ నవల, మయూరి, మహ్మద్ రేష్మ ఉన్నారు. అలాగే, దుగ్గొండి మండలం మందపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏవో బానోత్ మాధవి తనిఖీ చేశారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ సింగతి కార్తీక్, ఏఈవో వైజయంతి, సిబ్బంది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ వస్తేనే తాగునీరు

ట్యాంకర్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

మట్టెవాడ, నవంబర్ 14: వరంగల్ 29వ డివిజన్ పరిధిలోని రామన్నపేట, రఘునాథ్‌కాలనీలో తాగునీటి ఎద్దడి నెలకొంది. శీతాకాలంలోనూ వేసవిని తలపిస్తోంది. కాలనీల్లోకి ట్యాంకర్ వస్తేనే తాగునీరు పట్టుకునే పరిస్థితి దాపురించిందని మహిళలు వాపోతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికీ బల్దియా అధికారులు నల్లాల ద్వారా తాగునీరు అందించారని, కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా కాలనీల్లో నీటి ఎద్దడి నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా చేయాలని స్థానికులతోపాటు బీఆర్ఎస్ నాయకుడు కె.సదాంత్ కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నర్సంపేటరూరల్/నల్లబెల్లి/దుగ్గొండి, నవంబర్ 14: నర్సంపేట మండలంలోని గురిజాలకు చెందిన కత్తి నర్సమ్మ ఇటీవల మృతి చెందగా, గురువారం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, నాయకులు మంచిక దేవేందర్, గొడిశాల అశోక్, పత్రి కుమార స్వామి, దూడెల ప్రకాశ్, రవి, నవీన్, శ్రీకాంత్, భాస్కర్ పాల్గొన్నారు. అలాగే, నల్లబెల్లి మండలం నారక్కపేటలో పాలడుగుల కొమురమ్మ మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ గ్రామ నాయకులు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు తిప్పారపు రాంబాబు, ప్రధాన కార్యదర్శి పెంట శివ, ఓదెల రవి, కారుకూరి శ్రీనివాస్, రామారావు, పైడి, శ్రీను, అశోక్, చంద్రశేఖర్, మహేశ్, రాజు, నటరాజు, రమేశ్, లక్ష్మయ్య, నగేశ్, మోహన్, బాబురావు, శేఖర్ పాల్గొన్నారు. అంతేకాకుండా దుగ్గొండి మండలం చాపలబండలో పిన్నింటి సుందర్‌రెడ్డి మరణించగా, బాధిత కుటుంబ సభ్యులను మందపల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. ఆయన వెంట ఆరె కరుణాకర్‌రెడ్డి, మాటూరి పరమేశ్వర్, కురంగడ్ల నరేశ్, ఆరె తిరుపతి రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

రవీంద్రాచారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న ఎర్రబెల్లి

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, నవంబర్ 14: మండలంలోని పెర్కవేడుకు చెందిన కంచర్ల రవీంద్రాచారి(35) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామానికి చేరుకొని రవీంద్రాచారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, పూస మధు, బొమ్మెర వీరస్వామి, బండి రాజబాబు, గుగులోత్ జాజునాయక్, చిన్నాల రాజబాబు, బాషబోయిన సుధాకర్, కుల్లా వెంకన్న, ఆకుల సమ్మయ్య, గొడుగు యాకయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న నీలా-బాలరాజు దంపతులు

కొనుగోలు కేంద్రంలో విద్యుత్ షాక్

రైతు దంపతులకు తీవ్ర గాయాలు

రాయపర్తి, నవంబర్ 14: విద్యుదాఘాతంతో దంపతులు గాయపడిన ఘటన జేతురాంతండాలో జరిగింది. తండాకు చెందిన రైతు గుగులోత్ నీలా-బాల